# రామకృష్ణ మిషన్ హైస్కూల్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము

రామకృష్ణ మిషన్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల ప్రథమ సమావేశం 14, ఫిబ్రవరి 2016 ఆదివారంనాడు సీతానగరంలోని మన పాఠశాల ఆవరణలో ఘనంగా ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 4:30 గం॥ వరకు జరిగినది. ఇందులో సుమారు 800మంది పూర్వవిద్యార్థులు, 500మంది ప్రస్తుత విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులు, రామకృష్ణ మిషన్ స్వామిజీలు పాల్గొన్నారు. అందరికీ టీ మరియు మధ్యాహ్నభోజనాలు కల్పించడమైనది.

ఈ ప్రథమ వార్షిక సమావేశ నిర్వహణకు అయిన ఖర్చు రూ॥ 105,000/- మొత్తమును సుమారు 25మంది పూర్వవిద్యార్థులే విరాళ రూపంలో అందించారు. ఇంకా కొంతమంది పూర్వవిద్యార్థులు కార్యక్రమ నిర్వహణకు శ్రమదానం అందించారు. వారందరికి హృదయపూర్వక ధన్యవాదాలు.

ఈ సమావేశంలో భాగంగా జరిగిన బిజినెస్ మీట్‌లో దిగువ తెలుపబడిన తీర్మానములు చేయబడినవి.

1. ప్రతి సంవత్సరం జనవరి 26న పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశం నిర్వహించుట.
2. అక్టోబర్ 2, 2016న గోల్డెన్ జూబ్లి నిర్వహించుట.
3. గోల్డెన్ జూబ్లి సందర్భముగా స్మారక సంచికను వెలువరించుట.
4. గోల్డెన్ జూబ్లి నిర్వహణకు విరాళములు సేకరించుట.
5. ప్రతి సంవత్సరం జరిగే వార్షిక సమావేశ నిర్వహణకు (ఈ సం॥ రూ॥105,000/- అయినట్లే) కొంత ఖర్చు అవుతుంది. ఈ సమావేశాల నిర్వహణకయ్యే ఖర్చులనిమిత్తం ప్రతిసారీ విరాళాలు వసూలు చేయకుండా ఒక మూలనిధిని (కార్పస్ ఫండ్) ఏర్పాటు చేసి దానిపై వచ్చే వడ్డీని ఈ వార్షిక సమావేశాలకి అయ్యే ఖర్చు నిమిత్తం వాడాలని తీర్మానించారు. ఈ శాశ్వతనిధిని పరిపుష్టిచేయాలని తీర్మానం చేసారు.

ఈ మూలనిధికి పుష్కలముగా విరాళాలిచ్చి ఈ కార్యక్రమాలు నిరంతరాయంగా ప్రతి సంవత్సరము కొనసాగడానికి పూర్వవిద్యార్థులందరినుండి వారి వారి శక్తిమేరకు విరాళాలు అందించగలరని కోరుతున్నాము. పూర్వవిద్యార్థుల శాశ్వతనిధికి ఇంతవరకు రూ॥ 151,190/- విరాళాలు లభించాయి. శ్రీ చిలుకూరి వెంకటేశ్వర్లుగారు, మన పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు స్వర్ణజయంతి ఉత్సవాల నిమిత్తం రూ॥ 50,000/- విరాళాన్ని అందించారు.

ఈ సమావేశంలో పాఠశాల పూర్వవిద్యార్థులు శ్రీ కళ్ళం సుబ్బారెడ్డిగారు ఒక లక్షరూపాయలు కార్పస్ ఫండ్‌కు, యాభైవేల రూపాయలు వార్షికోత్సవానికి, శ్రీ బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి గారు యాభైవేల రూపాయలు, శ్రీ పోతురెడ్డి గారు యాభైవేల రూపాయలు, శ్రీ కంచర్ల సాంబశివరావు గారు పదివేల రూపాయలు కార్పస్ ఫండ్‌కు విరాళాలు ప్రకటించారు. ఈ సమావేశానికి సంబంధించిన ఫోటోలను కూడా మీకు పంపుతున్నాం.

సావనీర్‌లో ప్రచురించుటకుగాను పాఠశాలలో మీరు చదువుతున్నప్పుడు మీ స్వీట్ మెమరీస్‌ను క్లుప్తముగా రాసి పంపగలరు. అదేవిధముగా మీ దగ్గర మన పాఠశాలకు సంబంధించిన ఫోటోలు ఉంటే పంపగలరు. మన school e-mail id <rkmvschool@gmail.com>

ఇట్లు


ఎ. పుల్లారావు 1978 batch (9848111878)

జి.వేణు 1988 batch (9985369289)

కె. శివన్నారాయణ (అయ్యప్ప) 1992 batch (9566000637)

బి. రామలింగేశ్వరరావు 1988 batch (9299305339)


సీతానగరం

29-02-2016